

## ప్రగతికి పట్టం కట్టిన ప్రజలు

ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

2



www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 15 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08





# కొత్త సర్పంచ్ కొంగొత్త ఒరవడి

**పంచాయతీ ప్రగతికి బాటలు**

**ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి**

**మల్ రెడ్డిపల్లిలో మార్నింగ్ వాక్**

**మార్నింగ్ వాక్‌తో సమస్యల ప్రత్యక్ష పరిశీలన**

**సర్పంచ్ శ్వేత శివకుమార్**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి :** కొత్త సర్పంచ్... కొంగొత్త ఒరవడికి శ్రీకారం. మార్నింగ్ వాక్ పేరుతో ప్రతి వారం పంచాయతీలోని ఇంటింటికి తిరిగి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలపై క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. ఆయా సమస్యల సాధన చర్యలకు ఉపక్రమించారు.వివరాల్లోకి వెళితే..దామరగిద్ద మండలం మల్‌రెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రతివారం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ వార్డుల వారీగా ..మిగతా 2లో

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడలతో శారీరక దారుఢ్యం**

**క్రీడలతో నాయకత్వ లక్షణాలు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్ :** క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సిఎం కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ..మిగతా 2లో

## పాదాలు కడిగి పసుపు కుంకుమ రాసి

**శిశుమందిర్‌లో ఘనంగా అమ్మా, నాన్నల పాద పూజ**





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫిబ్రవరి 14 ని పురస్కరించుకొని అమ్మానాన్నల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పండితులు జంబోజు తిరుపతాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ పూజ నిర్వహించి తర్వాత మంత్రోచ్ఛారణల మధ్య విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాలు కడిగి పసుపు, కుంకుమ రాసి పూలదండలు వేసి పాదాలకు నమస్కరించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పిల్లలను దగ్గరికి ..మిగతా 2లో

## పాదాలు కడిగి పసుపు కుంకుమ రాసి



**మొదటి పేజీ తరువాయి...**

తీసుకొని గుండెలకు హత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో పోషకులు డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి సంస్కారాలను అందిస్తున్న ఏకైక పాఠశాలలు శ్రీ సరస్వతి శిశు మందిరాలని పేర్కొన్నారు. పోషకులు కూడా తమ యొక్క తల్లిదండ్రులను గౌరవించాలని కోరారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ విద్యతోపాటు చక్కటి సంస్కారాలను నేటి తరానికి అందిస్తున్న సరస్వతి శిశు మందిరాలను, ఆచార్యులను అభినందించారు. ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మ జిల్లా అధ్యక్షులు దేవ భూషణం మాట్లాడుతూ పిల్లలు చక్కగా పాదపూజ కార్యక్రమాన్ని శ్రద్ధతో భక్తితో చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమ వక్త దహెగాం గోవిందరావు మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలలో చదువుతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పిస్తున్నామని విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించి పోషకుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలు నడుపుతున్నామని తెలిపారు. సమితి అధ్యక్షులు భోనగిరి సతీష్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉంటుందో పిల్లలు అలా తయారవుతారని భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రతి పుట్టినరోజు తప్పకుండా తన తల్లి వద్దకు వెళ్లి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకుంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హనుమాండ్ల రాజన్న , ఉపాధ్యక్షులు వేణుగోపాల్ , కార్యదర్శులు నాగుల శ్రీనివాస్ , భోగ మధుకర్ , సభ్యులు కాంద్రే విశాల్ ,కల్లూరి సంతోష్ , జంజిరాల శ్రీనివాస్, చిప్ప రమాదేవి ,కల్లూరు వైష్ణవి ,బోనగిరి మంజూష ఆచార్యులు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...**

యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్ కొంగొత్త ఒరవడి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామంలోని 1వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించారు. మార్నింగ్ వాక్ సందర్భంగా సర్పంచ్ శ్వేత శివకుమార్ ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు ఎవరూ చేయని విధంగా పద్ధతిగా ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలపై స్పందిస్తున్న సర్పంచ్ తీరుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వార్డు ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం అవసరమని,అంగన్వాడీ భవనం నిర్మించాలని,కరెంటు స్తంభాల సమస్యతో పాటు పారిశుధ్య సమస్యలు ఉన్నాయని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు.



ప్రజల సమస్యలపై వెంటనే స్పందించిన సర్పంచ్ శ్వేత శివకుమార్,వీటన్నింటినీ ఎమ్మెల్యే సహకారంతో దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైనప్పటికీ ఇందిరమ్మ ఇల్లు లేని కుటుంబాలకు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు.



గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని,సమస్యలు ఉన్నప్పుడల్లా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు.

గ్రామంలో పారిశుధ్యం, త్రాగునీరు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం వల్ల పరిష్కారాలు వేగంగా సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ జగదీష్, ఉపసర్పంచ్ లాలప్ప, వార్డు సభ్యుడు రవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్వ గోపాల్, కాలనీ వాసులు కోతి శ్రీను,వెంకటప్ప,భీంషప్ప, ఆశా వర్కర్లు,మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి పట్టం కట్టిన ప్రజలు

### ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్గా ఏర్పడిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీతో ప్రజలు ఆశీర్వదించడం, కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే స్థానికంగా ఎమ్మెల్యేగా తాను తీసుకున్న అభివృద్ధి చర్యలను గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ఇది పార్టీపై ప్రజల నమ్మకానికి, పారదర్శక పాలనపై ఉన్న ఆశలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్గా ఏర్పడిన తరువాత జరిగిన ఈ తొలి ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తూ, అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. అందరి సమన్వయంతో, కార్యకర్తల కృషితో సాధించిన



విజయం అన్నారు.

ఇంతటి భారీ విజయాన్ని అందించిన మహబూబ్ నగర్ ప్రజలకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త నాయకత్వాన్ని కూడా ప్రజలు స్వాగతించారని పేర్కొన్నారు. కార్పొరేటర్లుగా గెలుపొందిన కార్పొరేటర్లు ప్రతినిధులు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసి, తమ డివిజన్ల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అంతకుముందు బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, దుష్యంత్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు అబ్దుల్ హక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## జగన్నాథపురంలో తెలంగాణ సాయుధ పోరాట

# అమరవీరుల సభ

### ముఖ్యఅతిథి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**అక్షిత న్యూస్ మునగాల :** మునగాల మండలం అంటనే ఒక చరిత్ర నేపథ్యం ఉన్నటువంటి మండలమని,ముఖ్యంగా జగన్నాథపురం గ్రామంలో అనేకమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది అసువులు బాసారని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం మునగాల మండలం జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక సభ లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో అనేక మంది అసువులు బాసారని, భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో జగన్నాథపురం గ్రామం నుండి అనేకమంది పాత్ర పోషించారని ఆయన అన్నారు. ప్రజలు ఓటు వేసి అధికారం ఇచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత విద్యతోపాటు, ఉచిత వైద్యాన్ని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ కూడా మహిళలకు ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా బాబులకు అండగా ఉంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ



పాలనపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. కేరళ రాష్ట్రంలో ఉన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉచిత విద్యను అమలు చేయాలన్నారు. కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రతి ఒక్కటి తెలంగాణ ప్రభుత్వం అనుసరించాలని ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. అందరికీ సమానమైనటువంటి అవకాశాలు ఉండాలన్న, అలాంటి సమాజం కోసం పోరాడేది సిపిఎం పార్టీ ఎర్రజెండా మాత్రమే అని ఆయన అన్నారు. రేపు జరగబోవు ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. గ్రామాలలో ఉండే ప్రజలు కార్యకర్తలు తెగబడి పని చేయాలన్నారు. ఎర్రజెండా పక్షాన నిలబడడం కోసం ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, ములకపల్లి రాములు, డి వైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సర్పంచ్ బొల్లం యమున, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చలికూర స్వరాజ్యం, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరావు, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, కొండారెడ్డి,సుందరయ్య,గోపయ్య శాఖ కార్యదర్శి లు బుత్తం వెంకన్న,దైద సైదులు, ఎస్కే ఖాజాబి ఖాదర్ సైదులు,కలకొవ సర్పంచ్ వెంకటాద్రి,నర్సింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిజెపి పట్టణ అధ్యక్షుడు

# హరి భూషణ్ రాజీనామా

### రాజీనామాను ఆమోదించిన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ భూపాల్ గౌడ్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** పురపోరు షాద్ నగర్ బీజేపీలో చిచ్చు పెట్టింది. మున్సిపల్ ఎన్నికల విభేదాలు రగులుకున్నాయి. బిజెపి నియోజకవర్గ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ తిట్టిన హరి భూషణ్ పటేల్ చివరకు పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన రాజీనామాను జిల్లా అధ్యక్షుడు ఆమోదించారు. బిజెపి రాజకీయాల్లో సంచలనంగా మారిన హరి భూషణ్ పటేల్ వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మిగిలింది. బిజెపి షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ తన రాజీనామా పత్రాన్ని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు అందించగా దానిని ఆమోదించినట్లు జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటన తెలియజేసినారు. ప్రస్తుతం బిజెపి నాయకత్వం హరి భూషణ్ పటేల్ రాజీనామాతో డైలమాలో పడింది. కొందరు స్థానిక నాయకుల వైఖరి నచ్చకనే హరి భూషణ్ పటేల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



**ఆత్మకూర్(ఏం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని రహీంఖాన్ పేట గ్రామంలో స్వయంభు గా వెలసిన పురాతమైన శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి శివరాత్రి సందర్భంగా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదగాని కళావతి లింగయ్య గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చందర్ గౌడ్,జిల్లా నాయకులు కోరే బిక్షపతి,కాంబోజు భాను ప్రకాష్,మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు,పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి,యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి దుంప పరుశరాములు,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య,ఆవుల మల్లయ్య కప్పే వెంకన్న,జోగు మచ్చగిరి,తాళ్లపెల్లి సాయికుమార్,ఏముడాల ఆంజనేయులు,తాళ్లపెల్లి నర్సయ్య,బూడిద మహేష్,కర్రే నవీన్,కర్రే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## 15 బెటాలియన్ లో దేవాలయ కళ్యాణ మండపం ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం బి.గంగారం 15వ బెటాలియన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించబడిన దేవాలయ కళ్యాణ మండపాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ని కమాండెంట్ ఏ. అంజయ్య పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు.మంత్రి తుమ్మల శిలాఫలకాన్ని ఆవిష్కరించి కళ్యాణ మండపాన్ని అధికారికంగా ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. మండపాన్ని పూలతో అందంగా అలంకరించారు.ఈ కళ్యాణ వేదిక నిర్మాణానికి దాతగా దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) మరియు ఆయన కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి విశేష సహకారం లభించింది. వారిరువురి ఉదార సహకారంతో నిర్మించబడిన ఈ వేదిక బెటాలియన్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాలు, వివాహాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడనుంది.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, సమాజ సేవాభావంతో ముందుకు వచ్చి ఇలాంటి శ్రేయోభిలాషి సామాజిక కార్యక్రమాలకు సహకరించిన దాతలను అభినందించారు. సిబ్బంది సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఈ వేదిక భవిష్యత్తులో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ బి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్.ఐలు రామ సత్యనారాయణ, ఉదయ్ కుమార్, ఆర్.ఎస్.ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది కార్యక్రమంలోపాల్గొన్నారు.దాతలనుఘనంగాసన్మానించికృతజ్ఞత

## శివాలయాలకు విరాళం అందజేత..

**మహా శివరాత్రి సందర్భంగా**
**చల్లా లక్ష్మీకాంత్ భక్తి పారవశ్యం..**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు శివాలయాలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ విరాళాలు అందజేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సైనికపురి కాలనీ అమృత్ పార్కులో గల శివాలయానికి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయానికి నూతన శోభ సంతరించు కోవాలనే ఉద్దేశంతో అట్టి గుడికి రంగులు అద్దుట నిమిత్తం రూ. 2516 లను ఆలయ నిర్వాహకులు దండు శ్రీనివాస్ విరాళం అందజేశారు. అంతేగాక మున్సిపల్ పరిధి పిల్లలమర్రి పురాతన శివాలయానికి రూ. 2016 లను విరాళంగా అందజేసి తన భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.

## నేడు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి..



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో బంజారాల ఆరాధ్య దైవమైన సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈనెల 15న(నేడు) నిర్వహిస్తున్నట్లు బంజారా నాయకులు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్ లో నిర్వహించిన లంబాడ సంఘాల సమావేశంలో పలువురు పాల్గొని మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ అహింస, సత్యం,ఆయుర్వేద ప్రకృతి వైద్యం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి అందించిన మహనీయులని కొనియాడారు. సేవాలాల్‌ను స్మరించుకుంటూ 'భోగ్ బండార్' కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమనీలో ప్రతి లంబాడ బిడ్డ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బంజారా భవన్ కు డీజే సౌండ్ సిస్టమ్ బహుకరించిన ఎఐబిఎస్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు లావుద్య బాలాజీ నాయక్ ను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లూనావత్ పాండు నాయక్,కో కన్వీనర్ లు ధరావత్ వీరన్న నాయక్, గుగులోతు నాగు నాయక్, సభ్యులు ధరావత్ ఛత్రు నాయక్, లావుద్య బాలాజీ నాయక్, ధరావత్ రెడ్యా నాయక్,భూక్యా పూల్ సింగ్ నాయక్,వాంకుడోతు వెంకన్న(వివి)నాయక్,బాలు నాయక్,భగ్గులాల్ నాయక్, అజయ్ నాయక్,భూక్యా మహేష్ నాయక్,నాయకులు బానోతు పూరియా నాయక్,మోతీలాల్ నాయక్,వస్రం నాయక్,నాగు నాయక్,గుగులోతు వీరన్న నాయక్,రాజేష్ నాయక్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాదాలు కడిగి పసుపు కుంకుమ రాసి

**శిశుమందిర్‌లో ఘనంగా**
**అమ్మా, నాన్నల పాద పూజ**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫిబ్రవరి 14 ని పురస్కరించుకొని అమ్మానాన్నల పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పండితులు జంబోజు తిరుపతాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ పూజ నిర్వహించి తర్వాత మంత్రోచ్చారణల మధ్య విద్యార్థులు వారి తల్లిదండ్రుల పాదాలు కడిగి పసుపు, కుంకుమ రాసి పూలదండలు వేసి పాదాలకు నమస్కరించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పిల్లలను దగ్గరికి తీసుకొని గుండెలకు హత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో పోషకులు డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి సంస్కారాలను



అందిస్తున్న ఏకైక పాఠశాలలు శ్రీ సరస్వతి శిశు మందిరాలని పేర్కొన్నారు. పోషకులు కూడా తమ యొక్క తల్లిదండ్రులను గౌరవించాలని కోరారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ విద్యతోపాటు చక్కటి సంస్కారాలను నేటి తరానికి అందిస్తున్న సరస్వతి శిశు మందిరాలను, ఆచార్యులను అభినందించారు. ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మ జిల్లా అధ్యక్షులు దేవ భూషణం మాట్లాడుతూ పిల్లలు చక్కగా పాదపూజ కార్యక్రమాన్ని శ్రద్ధతో భక్తితో చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమ వక్త దహెగాం గోవిందరావు మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలలో చదువుతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పిస్తున్నామని విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించి పోషకుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలు నడుపుతున్నామని తెలిపారు. సమితి అధ్యక్షులు భోనగిరి సతీష్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉంటుందో పిల్లలు అలా తయారవుతారని భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రతి పుట్టినరోజు తప్పకుండా తన తల్లి వద్దకు వెళ్లి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకుంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హనుమాండ్ల రాజన్న , ఉపాధ్యక్షులు వేణుగోపాల్ , కార్యదర్శులు నాగుల శ్రీనివాస్ , భోగ మధుకర్ ,సభ్యులు కాంద్రే విశాల్ ,కల్లూరి సంతోష్ ,జంజిరాల శ్రీనివాస్, చిప్ప రమాదేవి ,కల్లూరు వైష్ణవి ,బోనగిరి మంజూష ఆచార్యులు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్‌ను సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం అయిన నాగార్జునసాగర్ ను శనివారం నాడు నల్గొండ జిల్లా మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ జి. రమేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దవూర విద్యాశాఖ అధికారి తరి రాము, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్ లు ఘనంగా స్వాగతం పలికారు. సాగర్ సందర్శనలో భాగంగా టూరిజం లాంచీలో నాగర్జున కొండను మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి కావడంతో తన కుటుంబ సభ్యులకు తాను చదువుకున్న తరగతి గదిని,నివాసమున్న రూమును, భోజనశాలను చూపించి పాత రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనం,ధ్యానవనం, మహాస్తుపాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం అధికారులు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరికి నాగార్జునసాగర్ డ్యాం, నాగార్జున కొండ మ్యూజియం, బుద్ధవనం విశేషాలను స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ వివరించారు. వీరితోపాటు టూరిజం అధికారులు, స్థానిక పోలీసులు తదితరులు ఉన్నారు.

## అధైర్యపడొద్దు..
# అండగా ఉంటాం

**పుర పోరులో ఓటమి పాలైన అభ్యర్థులకు సిద్దార్థ భరోసా**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను యువనేత సిద్ధార్థ శనివారం పరామర్శించారు. అభ్యర్థులెవ్వరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం అని పేర్కొన్నారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో గెలుపు అంచున ఆగిపోయిన అభ్యర్థుల నివాసాలకు ఆయన స్వయంగా వెళ్లి, వారిలో ధైర్యాన్ని నింపారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు ఓటమితో కుంగిపోవద్దని సూచించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేసే తత్వం బీఆర్ఎస్ కార్యకర్తల డీఎన్ఏలోనే ఉంది. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు మనకు అనుకూలంగా రానంత మాత్రాన మనం చేసిన సేవ వృధా పోదని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి నమ్మకాన్ని మళ్ళీ గెలుచుకుందామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, పల్నాటి జానకి రెడ్డి, అంజి, బూర సైదులు, క్రాంతి, తుమ్మల ఫణి కుమార్, ఎం.డి షోయబ్, కాతోజు వినోద్ కుమార్, రమావత్ వినోద్ నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# గొలుసుకట్టు జోలికి వెళ్లొద్దు

### జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్

### మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్ల కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు.

మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు.ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు,పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.

సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్,టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మిడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు,ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.

అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి.లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు.అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే.ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు.సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు,ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## తప్పుడు కేసుల గతిశీలతపై జాతీయ సదస్సు

### వేదిక కానున్న గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పత్ర సమర్పణకు ఆహ్వానం

KAUTILYA
SCHOOL OF
PUBLIC POLICY

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ-కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ 'తప్పుడు కేసుల గతిశీలత (డైనమిక్స్)' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సమావేశాన్ని ఈ ఏడాది ఆగస్టు 21-22 తేదీలలో నిర్వహించనున్నట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సమావేశంలో పలువురు విద్యావేత్తలు,న్యాయ నిపుణులు,విధాన నిర్ణేతలు, పౌర సమాజ నిపుణులు కలిసి 'తప్పుడు కేసులు' అని పిలువబడే ఆరోపణల యొక్క చర్చ, చరిత్ర, అనుభవాలు, సామాజిక ప్రభావాన్ని పరిశీలించనున్నారు.ప్రత్యేకించి లింగం,చట్ట అమలు పద్ధతులు, ప్రజా అవగాహనలపై దృష్టి సారించనున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమం చట్ట దుర్వినియోగం కథనం, న్యాయ వ్యవస్థలపై దాని ప్రభావాలు,

దాని విస్తృత సామాజిక పరిణామాలపై ఆధారాల సహిత సంభాషణను పెంపొందించడం, ఇతర అధికార పరిధి నుంచి తులనాత్మక అంతర్దృష్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఈ సమావేశంలో ఔత్సాహికులు పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని తెలియజేశారు.అమూర్త పత్రాలను (సారాంశాలను) ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని,ఎంపిక చేసిన వాటిని మార్చి 5 నుంచి 14వ తేదీల మధ్య ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించాలని,వాటిపై తుది అంగీకారాన్ని మార్చి 20 లోగా తెలియజేస్తామన్నారు.ముసాయిదా (డ్రాఫ్ట్) పత్రాలను మే 15 లోగా సమర్పిస్తే,వాటిపై అభిప్రాయాన్ని జూన్ 15 లోగా తెలియజేస్తామని,సవరించిన తుది పత్రాలను ఆగస్టు 1 లోగా సమర్పించాలని స్పష్టీకరించారు.ఈ సదస్సు హైదరాబాదులోని కౌటిల్య ప్రాంగణంలో జరుగుతుందన్నారు. భారతదేశం నుంచి పత్ర సమర్పణ చేసేవారు వ్యక్తిగతంగా పాల్గొనవచ్చని, అంతర్జాతీయ స్కాలర్లకు పరిమిత ఆన్ లైన్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు.పరిశోధనా పత్రాలను పంపవచ్చని,అదే మెయిలు ద్వారా ఇతర వివరాలు కూడా తెలుసుకోవచ్చని సూచించారు.

## ఈనెల 20 వరకే సీసీఐ పత్తి కొనుగోళ్లు...

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** సీసీఐ కేంద్రం ద్వారా పత్తి కొనుగోళ్లు ఈనెల 20 వరకే జరుగుతాయని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కోలా నాగేశ్వర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అందుకు కపాస్ కిసాన్ యాప్ నందు రిజిస్టర్ అయిన రైతులు స్లాట్ రిజర్వు చేసుకొని ఈనెల 20 లోపు సీసీఐ కొనుగోలు కేంద్రాలకు విక్రయించుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ అమరవీరుడి విగ్రహావిష్కరణకి శ్రీరాముల యాదవ్, తూళ్ల వీరేందర్ గౌడ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. తెలంగాణ అమరవీరుడు పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య విగ్రహావిష్కరణకు బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందాల శ్రీరామ్ యాదవ్ తో పాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తో పాటు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిలకు తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య జన్మదిన సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ ఆధ్వర్యంలో.. సిరిపురం యాదయ్య అన్న సిరిపురం మహేష్ తో పాటు.. దాస వెంకటయ్య నేత, చేన్న సంజీవ, చేన్న సంతోష్, బొల్లు మహేందర్ బాబు, సొంత గ్రామంలో యాదయ్య విగ్రహం ఏర్పాటు చేయనున్న సందర్భంగా..బిజెపి నాయకులకు విగ్రహావిష్కరణకి రావాలని.. కోరినట్లు తెలియజేశారు.

## మహబూబ్ నగర్ కార్పొరేటర్‌గా గౌడ్‌ని సన్మానించిన పెద్దకొత్తపల్లి మండలం మాజీ యం,పి,పి, సూర్య ప్రతాప్ గౌడ్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ మాజీ చైర్ పర్సన్,ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి 49 డివిజన్ కార్పొరేటర్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రజలు నమ్మి మహబూబ్ నగర్ కార్పొరేటర్ గా ఆనంద్ గౌడ్ ని 706 మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారు గెలుపు మహోత్సవంలో మన ప్రియతమ నేత పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నిన్న రాత్రి ఆనంద గౌడ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మిమ్మల్ని నమ్మి గెలిపించిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకుని ముందుండాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట ఎక్మతాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్ యాపట్ల సర్పంచ్ గంగమ్మ కృష్ణ గౌడ్ కొత్తపేట సర్పంచ్ మానస చిత్రనాథ్ (రాకేష్), తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచముఖ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు**



**వలిగొండ /అక్షిత న్యూస్:** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వలిగొండ మండలంలోని వెంకటాపురంలో ఉన్న శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యందు 14 తేదీ శనివారం నుండి 15 వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజున సా.4.30 ని.లకు గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యము, అఖండ దీపారాధన, దీక్షాధారణ, మండపారధన, అగ్నిప్రతిష్టాపాన, భేరిపూజ, ధ్వజారోహణం తదుపరి తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడమైనదని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక

**బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపిక**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** తిరాని గిరిజన ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్న గుండం లక్ష్మణ్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 17 నుండి 20 వరకు ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి సివిల్ సర్వీస్ 70 కేజీ విభాగంలో పోటీలకు ఎంపికైనట్లు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి తెలిపారు, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన గుండం లక్ష్మణ్ ని, ఏసి ఎం ఓ ఉద్దవ్, జిసిడిఓ శకుంతల, క్రీడల అధికారి మాడవి షేకు, ఏటిడిఓ చిరంజీవి, వ్యాయామ ఉపాధ్యాయులు మీనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేశ్రం చంద్రకాంత్, టి డబ్ల్యూ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాథోడ్ రవీందర్, మడవి గోపాల్, మరియు పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు..

# శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు 'టాలెంట్ టెస్ట్' తొలిమెట్టు

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో వెలుగు చూసిన ప్రతిభ**

**నెక్కొండలో ముగిసిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ పోటీలు**

**జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థినుల ఎంపిక**







**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచే తార్కిక ఆలోచన శక్తిని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సైన్స్ టాలెంట్ టెస్టులు ఎంతగానో దోహదపడతాయని నెక్కొండ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే లక్ష్యంతో విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భౌతిక శాస్త్రం (ఫిజికల్ సైన్స్) పట్ల ఉన్న అపోహలు, భయాలను తొలగించి, వారిని అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకే టీచర్స్ ఫోరం కృషి చేస్తోందన్నారు. ఆన్‌లైన్ విధానంలో బహుళైచ్ఛిక ప్రశ్నలతో నిర్వహించిన ఈ పరీక్షలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇలాంటి పరీక్షలు భవిష్యత్తులో సైన్స్, ఇంజనీరింగ్, పరిశోధనా రంగాల్లో సరైన మార్గాన్ని ఎంచుకునేందుకు దిశానిర్దేశం చేస్తాయని వివరించారు.

**ప్రతిభ చాటిన విజేతలు:**

మండల స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.



అప్పలరావుపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థిని మార్త హర్షిణి, తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని ఈదునూరి వెన్నెల సమాన మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు.

ఇదే గురుకుల పాఠశాలకు చెందిన ఎన్. అక్షిత ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.

విజేతలకు హెచ్ఎం శ్రీదేవి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు శ్రవణ్ కుమార్, సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సంపత్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మి, సరిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్స్ ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులకు చర్యలు చేపట్టాలి

**ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులు భర్తీ చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ( ఐ.ర్ అండ్ పి.ఎం ) ప్రధాన కార్యాలయం కొత్తగూడెం కు స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ద్వారా వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీతీగలక్రాంతికుమార్.కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆపరేటర్లకు సంబంధించి సీ గ్రేడ్ మరియు బి గ్రేడ్ పదోన్నతులు కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు , కొత్తగూడెం , ఇల్లెందు , సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న బి గ్రేడ్ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు.

## చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీలకే ఇవ్వాలి

**పల్లగొర్ల మోదీరాందేవ్**



**చిట్యాల , అక్షిత న్యూస్ :** ఈనెల 16వ తేదీన మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ×చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ అభ్యర్థులకే కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్× అన్నారు.

వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 60 శాతం పార్టీ పరంగా ఇస్తాం అన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు, చిట్యాల మున్సిపాలిటీలో ఇంతవరకు ఒక బీసీ అభ్యర్థి చైర్మన్ కాలేదు కనుక 60 శాతం ఉన్న బీసీలను దృష్టిలో ఉంచుకొని చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి, మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపులో కీలకంగా పనిచేసిన బీసీ సమాజాన్ని గుర్తించి చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను బీసీ అభ్యర్థులకే కేటాయించాలన్నారు.

# గ్రామీణ వైద్యులకు అండగా ఉంటాం

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పేద ప్రజలకు 24 గంటలు365 రోజులు అందుబాటులో ఉండే గ్రామిణ వైద్యులకు అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు. ఖమ్మం పట్టణంలో ని మంచికంటి ఫంక్షన్ హాల్లో ఆర్ఎంపిడబ్ల్యూఏ 10 వ జిల్లా మహసభ జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని కొండలరావు అధ్యక్షతన జరిగిన సభకి ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి లపై దాడులు ఆపాలని ప్రభుత్వాలను కోరారు. సామాజిక చైతన్యం పై అవగాహన ఉండాలని స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కె భాస్కర్ అన్నారు.

గ్రామిణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా10 వ మహసభకు స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కె భాస్కర్ హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామిణ వైద్యులు వైద్యం తోపాటు సామాజిక చైతన్యం పై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఆర్ఎంపి లకు స్పర్శ సామాజిక అధ్యయన వేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఆర్ఎంపి వ్యవస్థ రోడ్డు న పడే పరిస్థితి నేడు దాపురించిందని ఐక్యంగా పోరాడకపోతే భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని గ్రామిణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పంగా మల్లేశం స్టీరింగ్ కమిటీ మెంబర్ మిట్టపల్లి రాజమౌళి లు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎంసీ టిజిఎంఏసీ లు కలిసి సంయుక్తంగా మనపై చేస్తున్న దాడులను అరికట్టాలంటే ముందు మనమంతా ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని కోరారు. పరిమితికి మించి వైద్యం చేస్తున్నామనే సాకుతో మనపై వివిధ రూపాల్లో దాడులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ మహసభని విజయవంతం చేసిన ఆర్ఎంపిడబ్ల్యూఏ సభ్యులకు మహసభకు ఆర్థిక సహకరం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కె క్రిష్ణ మూర్తి రాష్ట్ర కమిటీ సభ్యులు ఐ నారాయణ రావు కొంగర గోపి బండి కొమరయ్య జిల్లా కొశాధికారి హసన్ ఉపాధ్యక్షులు జెడి మూర్తి షేక్ నాగుల్ మీరా మురహరి ఖాసీం మాధవరెడ్డి రహీం వెంకటరమణ అక్కినపల్లి నాగేశ్వరరావు పుల్లారెడ్డి గౌతమ్ బాలు కిషోర్ భాస్కర్ క్రిష్ణమోహన్ రమేష్ కాంతారావు కనకరావు శ్రీరాములు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బాధ్యులు పర్సగాని నాగేశ్వరరావు దావా సత్యనారాయణ ప్రచార కార్యదర్శి గండారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రికి జిల్లాలో మహా బందోబస్తు

**భక్తుల రాక దృష్ట్యా విస్తృత భద్రతా ఏర్పాట్లు ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**

**నిర్మల్ జిల్లా, అక్షిత బ్యూరో:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రధాన శివాలయాల్లో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రత్యేకంగా కడెం మండలంలోని పాపహరేశ్వర స్వామి దేవాలయం, బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం, దస్తురాబాద్ మండల శివాలయం, నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రిపేట, శివకోటి మందిరం, నగరేశ్వరవాడ తదితర ప్రధాన దేవాలయాలకు భక్తులు అధిక



సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు రద్దీ నియంత్రణకు ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. దేవాలయ పరిసరాల్లో నిరంతర పోలీస్ పహారా, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచడం వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు వివరించారు.

శివరాత్రి వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షిస్తూ భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## స్క్రాప్ దొంగతనాన్ని అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్ :** మందమర్రి కేకే ఓసి గనిలో స్క్రాప్ దొంగతనానికి యత్నించిన వ్యక్తులను ధైర్య సాహసాలతో పట్టుకుని, దొంగిలించబడిన వస్తువులను స్వాధీనం చేసుకున్న సీనియర్ సెక్యూరిటీ గార్డ్ పెద్దపల్లి సదానందం (ఎస్ అండ్ పిసి), మొబైల్ టాస్క్ ఫోర్స్ సభ్యులను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సంస్థ ఆస్తులను కాపాడడంలో ప్రతి ఉద్యోగి బాధ్యతతో వ్యవహరించాలని, సదానందం చూపిన అప్రమత్తతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, జూనియర్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, జమ్మిదార్ లక్ష్మణ్, ఇంటిలిజెన్స్ గార్డ్ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శరీర దానం ఒక విజ్ఞాన గ్రంథం



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** ఒక వ్యక్తి తన మరణానంతరం మట్టిలో వృధాగా కలిసి పోకుండా వైద్య విద్యార్థుల పరిశోధనకు ఒక విజ్ఞాన గ్రంథంగా ఉపకరిస్తుందని సూర్యాపేట స్పందన శరీర, అవయవ దాన సంస్థ సభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రం చర్చికాంపౌండ్ వీధిలో ఉప్పల ఈశ్వరమ్మ,ఆడెపు సత్తెమ్మ అనే ఇరువురు మహిళలు తమ శరీర దాన అంగీకార పత్రాలను సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుండా రమేష్,మిట్టకోల కోటయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు,సామాజిక వేత్త గుండా రమేష్ మాట్లాడుతూ అవయవ దానం,శరీర దానం చేయడం త్యాగానికి ప్రతీకయని , సత్సంకల్పంతో తమ అంగీకారం తెలిపిన దాతలను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నంద్యాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## శివ సత్తులకు చీరల పంపిణీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 15 సంవత్సరాలుగా “శివసత్తుల”కు చీరలు పంపిణి కార్యక్రమం చేపట్టిన గోరంటల శరత్ బాబు, చీరల పంపిణి అనంతరం మాట్లాడుతూ.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశిస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివసతులను గౌరవించడం ద్వారా దేవునికి సేవ చేసుకున్నట్లు అని వారి ద్వారా లోక కళ్యాణం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివసత్తులు మల్లికాంబ, కళావతి, సుశీల, అన్నపూర్ణ,,నీళాంబరి తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణం విద్యానగర్ లో శనివారం ఆంజనేయులు ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. ఇంట్లోని విలువైన సామాగ్రి దగ్ధమైంది. దీంతో ప్రమాదానికి గురైన ఇంటికి మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17 వార్డ్ కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. జరిగిన నష్టానికి పరిహారం గురించి అధికారులతో మాట్లాడుతానన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సాయం త్వరగా అందే విధంగా చర్య తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ టి. రామకృష్ణ,విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడెల్లి తిరుపతిరెడ్డి, మన్య కృష్ణమూర్తి, కృష్ణకిషోర్ రెడ్డి, ఇంజం లచ్చిరెడ్డి, గుడిపాటి కృష్ణ శ్రీను నాయక్, ఎండి.రఫీ దానవత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## మహా శివరాత్రి ఉత్సవాలకు శ్రీనివాసరెడ్డి 21,000 రూపాయలు విరాళం



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు స్థానిక ఉత్సవ కమిటీ వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాసరెడ్డి 21,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి స్థానిక సర్పంచ్ బరిగెల బాబు మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్ ఉప సర్పంచ్ బక్క ఎల్లయ్య మండల పార్టీ నాయకులు కుక్కల భాస్కర్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, సొమెందర్, గజావెల్లి రాజు, గజావెల్లి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపూర్ కుస్తీ పోటీలకు మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే బోస్లె నారాయణరావు పాటిల్‌కు ఆహ్వానం

### 16న కుంటాల మండలం సూర్యాపూర్‌లో కుస్తీ పోటీలు

### గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆహ్వాన పత్రం అందజేత



**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా కుంటాల మండలం సూర్యాపూర్ గ్రామంలో ఈ నెల 16-02-2026, సోమవారం నిర్వహించనున్న కుస్తీ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మాజీ శాసనసభ్యులు, ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లె నారాయణరావు పటేల్ను గ్రామ పెద్దలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు గ్రామంలో ప్రతి సంవత్సరం కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుస్తీ పోటీలకు పరిసర గ్రామాల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువతను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు శివరాత్రి సందర్భంగా భైరవసేర్లా భైరవేశ్వర స్వామి ఉత్సవాలు

### జోగ్యతండ సమీపంలో వెలసిన భైరవసేర్లా భైరవేశ్వర స్వామి

### ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరజిల్లుతున్న క్షేత్రం


### ప్రకృతి ఒడిలో కొండల నడుమ వెలసిన ఈ పుణ్యక్షేత్రం

### జోగియ తండా సర్పంచ్ కుమార్





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని సిద్దాపురం జోగ్యతండ సమీపంలో వెలసిన



భైరవసేర్లా భైరవేశ్వర స్వామి ప్రకృతి ఒడిలో కొండల నడుమ వెలసిన ఈ పుణ్యక్షేత్రం కూడా ఆకట్టుకునేలా ఉంది క్షేత్ర మహాశివరాత్రి జాతర 2026 నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతంలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరజిల్లుతున్న క్షేత్రం శివరాత్రి పర్వదినానికి సిద్ధమవుతోంది సిద్దాపురం పరిధిలోని జోగియ తండా సమీపంలో ఎస్ ఎల్.బిసి ప్రాజెక్టుకు దగ్గరగా వంకేశ్వరం సరిహద్దుల్లోని కొండల మధ్య ఈ క్షేత్రం ఉంది ప్రకృతి సౌందర్య, దట్టమైన అడవి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ ఇక్కడ కొలువై ఉన్న భైరవుడు శివుడు భక్తుల కోరికలను తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందాడు పాదయాత్ర శివరాత్రి వేళ భక్తులు కాలినడకన అడవి మార్గం గుండా స్వామి వారిని దర్శించుకోవడం ఇక్కడి ప్రత్యేక ఆచారం ముఖ్య కార్యక్రమాలు ఫిబ్రవరి 15, 2026 మహాశివరాత్రి జాతర ఈ ఏడాది ఫిబ్రవరి 15న భారీ ఎత్తున జాతర నిర్వహించబడుతుంది అన్నదానం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని జోగియా తండా సర్పంచ్ కుమార్ తెలిపారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాము.

## ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

### విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులసమావేశంలో రైతు సంఘం నాయకులు సత్యనారాయణ రెడ్డి




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** శనివారం రోజు తల్లాడ దొడ్డ కృష్ణయ్య భవనంలో విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల డివిజన్ స్థాయి సమావేశం రాజారావు అధ్యక్షతన జరిగినది.దీనిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు అందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకొని తమకు రావలసిన వేతనాలు పొందాలని ఈ సందర్భంగా తెలియపరిచినారు.విద్యుత్ శాఖలో కిందిస్థాయి ఉద్యోగులైన మీటర్ రీడర్ లు, బిల్ కలెక్టర్లు అన్ మేన్ కార్మికులు , కనీస వేతనాలు లేవని ఏళ్ల తరబడి పనిచేస్తున్నా గాని యాజమాన్యం ప్రభుత్వం గుర్తించడం లేదని అధికారాంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే వీరి గురించి చర్య తీసుకోవాలని రాబోయే రోజులలో దీనికోసం పెద్ద ఎత్తైన ఆందోళన చేయాల్సి ఉంటుందని తెలియపరిచినారు. అనంతరం వారు డివిజన్ కమిటీని ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా అశోక్, డివిజన్ అధ్యక్షులుగా రాజారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామకృష్ణ ,కార్యదర్శులు . డి.సురేష్ ఉపాధ్యక్షులుగా ఎస్. వంశీ, ఎస్ .రాము సహాయ కార్యదర్శులుగా హరి,నరేష్ , కోశాధికారిగా రాజేష్ లను ఎన్నుకున్నారు.

## హుస్నాబాద్ క్లస్టర్లో అత్యవసర సేవా వాహనాల తనిఖీ

### సిబ్బందికి సూచనలు చేస్తున్న అధికారులు



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ క్లస్టర్ పరిధిలో అందుబాటులో ఉన్న అత్యవసర సేవా వాహనాలపై శనివారం అధికారులు సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీకి ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్, సిద్దిపేట జిల్లా ఈఎమ్ హరిరామ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తనిఖీలో భాగంగా క్లస్టర్లో సేవలందిస్తున్న 108 అంబులెన్సు కోహెడ, హుస్నాబాద్, మద్దూరుతో పాటు హుస్నాబాద్లోని 102, 1962 వాహనం పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల సాంకేతిక స్థితి పరికరాల అందుబాటు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వేగం తదితర అంశాలను అధికారులు సమీక్షించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును కూడా పరిశీలించి, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలనే దిశగా సూచనలు అందించారు. ముఖ్యంగా అత్యవసర ఫోన్ కాల్స్ కి సమయానుకూలంగా స్పందించడం, వాహనాల నిర్వహణలో అప్రమత్తత, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సిబ్బందిగా రమేష్, శ్రీనివాస్, రాజిరెడ్డి, జగన్, వీరేశం వెంకట్, ప్రేమ్ కుమార్ రాజు బి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి సృజన్ తదితరులు పాల్గొన్నారు.